క్లుప్తంగా

కోదాడ నియోజకవర్గంలో నేడు మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

మునగాల/మోతె/నడిగూడెం : కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి సోమవారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో డీసీసీబీ డైరెక్టర్, చింతలపాలెం పీఏసీఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, గుడిమల్కాపురం మాజీ వార్డు సభ్యుడు గండారపు రాముడు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు నాగార్జునరెడ్డి, ప్రసాద్, కోట్యానాయక్, నజ్మాసైదా, రాజు, షబ్బీర్, పెద్దబాలు, మహేష్‌చారి పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించిన శ్రీసంతాన సోమలింగేశ్వర స్వామి వారికి కార్తీకమాస చివరి ఆదివారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహు కేతువుల పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహాచార్యులు, భక్తులు బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి, అమర్‌నాథ్‌రెడ్డి, ధనలక్ష్మి, మల్లికార్జునరావు, ప్రియాంక, సూర్యనారాయణ, నరసింహచారి, వెంకటేశ్వర్లు, రమేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగిఉండాలి



నేరేడుచర్ల : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

మేళ్లచెరువు : ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హరిత అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ ఎంతో ప్రమాదకరమైన వ్యాధి అని, కేవలం అవగాహనతోనే నిర్మూలించవచ్చని అన్నారు. రక్త మార్పిడి, ఇంజక్షన్స్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ఎయిడ్స్‌ను నిర్మూలించాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులు ఎయిడ్స్ అనే ఆకృతిలో కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం

నేరేడుచర్ల : మండల కేంద్రంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ర్యాలీ చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ జోన్ చైర్మన్, హెచ్‌ఎం బట్టు మధు, పెంచికల్‌దిన్న ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎల్.శ్రీనివాస్, క్లబ్ కోశాధికారి యూసుఫ్, ఎంఎల్‌హెచ్‌ఓ శ్రీవిద్య, స్టాఫ్ నర్సు పుష్ప, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, శ్రీను, రామానుజన్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న శివప్రసాద్

కోదాడరూరల్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ సీహెచ్.శివప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని తమ్మరలో నిర్వహించిన సంస్థ సభ్యుల కార్తీక మాసవనభోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డాక్టర్ శివరాంప్రసాద్, డాక్టర్ రామారావు, కనకదుర్గ, లక్ష్మీనసింహాచార్యులు, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని చింతలపాలెంలోని మండల రిసోర్స్ భవనంలో ఆదివారం విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేయడంతో పాటు వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

ఉత్తమ సేవలు అందిస్తేనే సమాజంలో గుర్తింపు



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

నేరేడుచర్ల : ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని ట్రాన్స్‌కో మండల ఇన్‌చార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో మండలంలోని ముకుందాపురం లైన్‌మన్‌గా పనిచేస్తున్న మోహన్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోహన్‌రెడ్డి హెల్పర్ స్థాయి నుంచి లైన్‌మన్‌గా అనేక సేవలను అందించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మల్లెపల్లి గురువయ్య, 1104 యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, రిటైర్డ్ లైన్ ఇన్‌స్పెక్టర్ ఖాదర్, లైన్‌మెన్‌లు పేతురు, విజయ్, ట్రాన్స్‌కో సిబ్బంది కృష్ణయ్య, కృష్ణారెడ్డి, సురేష్, మహేష్, నర్సిరెడ్డి, నరేందర్, ప్రేమ్‌కుమార్, వెంకటయ్య, కనకయ్య, ఉపేంద్రాచారి ఉన్నారు.

ఘనంగా కార్తీక వన సమారాధన



గరిడేపల్లి : వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



హుజూర్‌నగర్ : బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన, వనభోజన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలో ఆదివారం బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో..

కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ పరిధిలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉసిరి, తులసిచెట్లకు, శివపార్వతులకు, విష్ణువుకు పూజలు చేశారు. అనంతరం కార్తీకదీపం వెలిగించి దీపారాధన చేశారు. అనంతరం మహిళలు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని వీరన్నస్వామి దేవాలయం వద్ద మహిళలు కార్తీక వనభోజన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్తీక మాసం చివరి రోజు అమావాస్య కావడంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉసిరిచెట్టు కింద భోజనాలు చేశారు. మహిళలు కోలాట ప్రదర్శన, పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంజిరెడ్డి సేవలు చిరస్మరణీయం



అంజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు తదితరులు

కోదాడరూరల్ : పేద ప్రజల కోసం కాంగ్రెస్ నాయకుడు అన్నెం అంజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని రామలక్ష్మీపురంలో అంజిరెడ్డి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఇర్ల సీతారాంరెడ్డి, కన్నారెడ్డి, సాగర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, చిన్న వెంకటరెడ్డి, గుర్వయ్య తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువులో ఉచిత వైద్యశిబిరం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఖమ్మం కిమ్స్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. పీఎస్ఆర్ (పొంగులేటి స్వరాజ్యం–రాఘవరెడ్డి) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించినట్లు, ఈ శిబిరంలో సుమారు 450మందికి గుండె, ఎముకలు, గ్యాస్ట్రో, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్, గోవింద రెడ్డి, డాక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మాలధారులకు అన్నదానం



కోదాడరూరల్ : అన్నదానంలో పాల్గొన్న దాతలు, నిర్వాహకులు, అయ్యప్ప మాలధారులు

కోదాడరూరల్ : పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో 21వరోజు అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఆదివారం మాలధారులకు న్యాయవాది మంద వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చింతలపాటి వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసునాయుడు, మాలధారులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రం శివారులో గల అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఆదివారం మండల కేంద్రానికి చెందిన వల్లోజు వెంకన్న గురుస్వామి –నళిని దంపతులు, పెన్‌పహాడ్ మండలానికి చెందిన సాయిబాబా అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాసాచారి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు వల్లోజు మహేష్, నవీన్ పాల్గొన్నారు.

మంద వెంకటరత్నమ్మ మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ మంద విజయమోహన్ తల్లి మంద వెంకటరత్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం దశదినకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, మృతురాలి కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

కోదాడ నియోజకవర్గంలో నేడు జరుగు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేయుచున్న నీటి పారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గౌ॥ శ్రీ కెప్టెన్ యన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారికి స్వాగతం - సుస్వాగతం



శ్రీ యన్. కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు
నీటిపారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు

సమయం	ఆర్ & బి పనుల వివరములు	మంజూరైన నిధులు (కోట్లు)	కి.మీ.	లబ్ధిపొందే గ్రామాలు	జనాభా
10.00 AM	యన్‌హెచ్9 నుండి మోతె వరకు డబుల్ రోడ్డు నిర్మాణం	25.00	12.80	మొద్దుల చెర్వు స్టేజ్, విజయ రాఘవాపురం, రేపాల, నర్సింహులగూడెం, మోతె	8612
10.45 AM	బరాఖత్‌గూడెం నుండి కాగిత రామచంద్రాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం	20.00	09.50	బరాఖత్‌గూడెం కృష్ణానగర్, నడిగూడెం కాగిత రామచంద్రాపురం	11010
11.30 AM	శాంతినగర్ నుండి నడిగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం	25.00	12.20	శాంతినగర్, అనంతగిరి అమీనాబాద్, వసంతాపురం వాయిలసింగారం, గోల్‌తండ రత్నవరం, చాకిరాల,నడిగూడెం	16109
12.15 PM	ఆకుపాముల నుండి రత్నవరం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం	16.00	7.50	ఆకుపాముల, కోదండరామాపురం, తెల్లబల్లి, రత్నవరం	6863
01.00 PM	కోదాడ పట్టణంలో లారీ ఆఫీస్‌నుండి కొమరబండ జంక్షన్ వరకు 4 లైన్‌రోడ్డుగా విస్తరణ	18.00	03.30	కోదాడ పట్టణం	64234
01.45 PM	కోదాడ పట్టణంలో ఆర్ & బి గెస్ట్‌హౌస్ ఆర్ & బి సబ్ డివిజన్ కార్యాలయం శంకుస్థాపన	08.00	0.22 (గుంటలు)	జి+1 ఫ్లోర్	
02.30 PM	చనుపల్లి నుండి అనంతగిరి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం	20.00	10.30	అనంతగిరి పాలారం, పాలారం తండ చనుపల్లి	6518
03.30 PM	ఆకుపాములలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం (స్కిల్‌డెవలప్‌మెంట్‌సెంటర్) శంకుస్థాపన	10.00	1.05 (ఎకరాలు)	జి+2 ఫ్లోర్స్	



శ్రీమతి యన్. పద్మావతి రెడ్డి గారు
శాసనసభ్యురాలు, కోదాడ

అందరూ ఆహ్వానితులే...